నర్సాపూర్‌పై వీడిన సస్పెన్స్

అవుల వైపే అధిష్టానం మొగ్గు

5 లో







# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 29 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9


# మెదక్‌లో స్పీడు పెంచిన కారు



- హ్యాట్రిక్ కోసం పద్మాదేవేందర్‌రెడ్డి ప్రణాళికలు
- చేరికలపై ప్రధాన దృష్టి
- అదే స్థాయిలో విస్తృత ప్రచారం
- నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- అక్కడక్కడ అడ్డగింపులు

2 లో



# దుబ్బాక కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్

- చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ దక్కడంతో సంబరాలు
- త్రిముఖ పోటీలో చెరుకుదే విజయమంటున్న క్యాడర్
- ప్రజా క్షేత్రంలో ఉండడం వల్లే శ్రీనివాస్‌రెడ్డి వైపు మొగ్గిన అధిష్టానం



దుబ్బాక/తొగుట, అక్టోబర్ 28, మనం న్యూస్: గత కొన్ని రోజులుగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌పై నెలకొన్న ఉత్కంఠకు శుక్రవారం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాతో తెరపడింది. ఇప్పటికే బిఆర్ఎస్, బీజేపి పార్టీ అభ్యర్థులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎం. రఘునంద న్‌రావులను ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది తేలకపోవడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. దీనంత టికీ కాంగ్రెస్ అధిష్టానం తెరదించుతూ శుక్రవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని ప్రకటించడంతో క్యాడర్‌లో జోష్ పెరిగింది. శ్రీనివాస్‌రెడ్డి పేరు ప్రకటించగానే నియోజ కవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. దుబ్బాక నియోజకవ ర్గానికి కాబోయే ఎమ్మెల్యే చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అని నినాదాలతో హోరెత్తించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పట్ల స్పందించి అండగా ఉంటామని భరోసా కల్పించడం, కరోనా సమయంలో నియోజకవర్గ

*మిగతా 2లో..*

# చేగుంటలో బిఆర్ఎస్‌కు భారీ ఝలక్



- కమలం గూటికి ఎనిమిది మంది ఉపసర్పంచ్‌లు
- ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరిక
- బిఆర్ఎస్ నుండి బీజేపిలోకి రోజురోజుకు పెరుగుతున్న వలసలు
- ప్రజలు వాస్తవాన్ని గుర్తించారంటున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

2 లో



## మెదక్‌లో స్పీడు పెంచిన కారు



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ః హ్యాట్రిక్ గెలుపే లక్ష్యంగా మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి స్పీడు పెంచారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్నారు. మైనంపల్లి హనుమంతరావు సొంత గ్రామం టార్గెట్‌గా గ్రామ ఎంపిటిసి జయమ్మను, అదే గ్రామానికి చెందిన మైనంపల్లి బంధువులను పద్మారెడ్డి టార్గెట్ చేసి పార్టీలో చేర్చుకున్నారు. అంతే స్థాయిలో కౌంటర్‌గా మైనంపల్లి సైతం పద్మారెడ్డి స్వగ్రామం కోనాపూర్‌లో భారీ చేరికలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గ్రామానికి చెందిన అనేక మంది కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. దీంతో మెదక్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. దీంతో ఎలాగైనా మైనంపల్లి పై పైచేయి సాధించాలని భావిస్తున్న ఎమ్మెల్యే పద్మారెడ్డి చేరికలపై ప్రధానంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అన్ని మండలాల్లో ఆమె కాంగ్రెస్ అసంతృతప్తులకు గాలం వేసి బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. కొందరికైతే ముందే నామినేటెడ్ పదవులు ఆఫర్ చేస్తూ పార్టీలోకి లాక్కుంటున్నారని ప్రచారం కొనసాగుతుంది. ఒక వైపు చేరికలపై దృష్టి సారిస్తూనే అదే స్థాయిలో నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

**–అక్కడక్కడ అడ్డగింపులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఓటర్లను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గత ఎన్నికల ప్రచారంలో మాదిరిగానే అక్కడక్కడ ఓటర్లు ఆమెను అడ్డుకుంటున్నారు. గెలిచిన రెండు పర్యాయాలు తమకు ఏమీ చేయలేదని ఆమెను నిలదీస్తున్నారు. తాజాగా పాపన్నపేట మండల పరిధిలోని డాక్యా తండా, మెదక్ మండల పరిధిలోని గంగాపూర్ గ్రామాలలో ఆమె ప్రచారాన్ని అడ్డుకున్న ఓటర్లు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదని నిలదీశారు. దీంతో తాను ప్రచారం మధ్యలోనే వెనుదిరిగారు. ఏదేమైనా ఎన్నికలకు మరో నెల రోజులు ఉండడంతో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనేది వేచి చూడాల్సిందే.

## బిఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులుగా నాగరాజు నియామకం

### నియామకపత్రం అందించిన ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 28, మనం న్యూస్ః బిఆర్స్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వర్గల్ మండలానికి చెందిన దేవగనిగా నాగరాజును నియమించారు. ఈ మేరకు శనివారం ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వైష్ణవి గార్డెన్‌లో నాగరాజును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా యూత్ అధ్యక్ష పదవి ప్రత్యేక నియోజకవర్గం కేటాయించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తలు గుర్తింపు, సముచిత స్థానం ఉంటుందన్నారు. బిఆర్ఎస్‌లో యువత పాత్ర కీలకమన్నారు. పార్టీ గెలుపుకు యువత కష్టపడి పని చేయాలని కోరారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి గడపకు వివరించాలని ఆయన సూచించారు.


# దుబ్బాక కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్

మొదటి పేజీ తరువాయి..

ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి అనుకూలంగా మారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**–పాదయాత్రతతో నియోజకవర్గ పర్యటన**

దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర గత నాలుగు నెలలుగా నియోజకవర్గంలోని సుమారు 145 గ్రామాల్లో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజ సమస్యలను వినడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గానికి తాను చేయబోయే అభివృద్ధి పనులపై ప్రజలకు తెలియజేస్తూ తనను ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ముత్యంరెడ్డి ఆశయాలను సాకారం చేయడానికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవ నినాదం పేరుతో ప్రజలను ఆలోచింపజేస్తూ మళ్లీ ఆ అభివృద్ధి దుబ్బాకలో చేస్తానన్న నమ్మకం కలిగేలా తన ప్రసంగాల్లో ప్రజలకు తెలియజేస్తున్నారు.



ఈ పాటికే దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఉన్న మెజార్టీ గ్రామాల్లో కమిటీలు వేసి గ్రామ స్థాయిలో క్యాడర్ పెంచుకున్న శ్రీనివాస్‌రెడ్డి పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు.

**–కాంగ్రెస్ పార్టీ హామీలపై ధీమాతో ప్రజల్లోకి**

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు ప్రజల్లోకి తీసుకొని



వెళ్లి ప్రజలకు తెలియజేయడం వల్ల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు సునాయాసం అవు తుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తుండగా దుబ్బాక బరిలో కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజేపి పార్టీలు బలమైన అభ్యర్థులు కాబట్టి త్రిముఖ పోటీ ఉంటుందని ఓటర్లు అంచనా వేస్తున్నారు. 2 లక్షల రైతుల పంట రుణాలను ఏకకాలంలో రుణమాఫీ, రూ.4 వేల పింఛన్, గృహలక్ష్మి ద్వారా ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షలు, అర్హులైన మహిళలకు నెలకు రూ.2, 500 ఆర్థిక సాయం, రైతులకు గిట్టుబాటు ధర పెంచడం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు తన గెలుపుకు అవకాశాలుగా ఉంటాయని శ్రీనివాస్‌రెడ్డి ధీమాగా ఉన్నారు. పాదయాత్రలో సైతం బిఆర్ఎస్, బీజేపి నాయకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని, ప్రత్యర్థుల వైఫల్యాలు తనకు అనుకూలంగా ఉండే అవకాశం ఉందని, తన తండ్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేరని, మళ్లీ తనను గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు.



## మూడోసారి మహిపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం

### పటాన్‌చెరు సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్

రామచంద్రాపురం, అక్టోబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో 111, 112 డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సర్కిల్ అధ్యక్షులు పరమేశం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ప్రొటైమ్ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె. సత్యనారాయణ, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి భారీ మెజార్టీతో మహిపాల్‌రెడ్డిని మూడవసారి ముచ్చటగా గెలిపించుకోవాలన్నారు. ఆర్‌సి పురాన్ని అన్ని హంగుల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని, అన్నా అంటే నేనున్నా అనే మహానుభావుడు మహిపాల్ అన్న అని పరమేష్ అన్నారు. ప్రతి కార్యకర్త తానే ఎమ్మెల్యేగా భావించి ఒక సైనికుడిలా అన్న గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజన్ అధ్యక్షులు గోవింద్, ఐలేష్ యాదయ్య, నగేష్, ఆదర్శ్‌రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు కృష్ణకాంత్, క్రాంతి, విశాల్, జిఎంఆర్ యువసేన నాయకులు సోహైల్, చాంద్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చేగుంటలో బిఆర్ఎస్‌కు భారీ ఝలక్



దుబ్బాక టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ః చేగుంట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి ఉప సర్పంచ్‌ల రూపంలో భారీ ఝలక్ తగిలింది. చేగుంట మండల సీనియర్ నాయకులు తాడెం వెంగళరావు ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో ఎనిమిది మంది ఉప సర్పంచ్‌లు ఏకంగా ఒకేసారి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి శనివారం బీజేపిలో చేరారు. చేగుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వడియారం ఉప సర్పంచ్ గిరి గౌడ్, కర్నాల్‌పల్లి ఉప సర్పంచ్ భూపతి, పులిమామిడి కిష్టాపూర్ ఉప సర్పంచ్ మల్లేశం, కసాన్‌పల్లి ఉప సర్పంచ్ గంగారెడ్డి, రాంపూర్ ఉప సర్పంచ్ స్వామి, ఉల్లి తిమ్మాయిపల్లి ఉప సర్పంచ్ స్వామి గౌడ్, చిన్న శివునూరు ఉప సర్పంచ్ స్వామి యాదవ్, పెద్ద శివునూరు ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్‌లు దుబ్బాకలోని ఎమ్మెల్యే స్వగృహంలో భారతీయ జనతాపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల నుండి యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా చేగుంట మండలం నుండి ఒకేసారి ఎనిమిది మంది ఉప సర్పంచ్‌లు బీజేపిలో చేరడంతో చేగుంట మండలంలో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం ఏర్పడిందనే చెప్పుకోవచ్చు. అయితే ఈ వలసలు ఇంతటితో ఆగిపోకుండా మరికొద్ది రోజుల్లోనే మరింతగా పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచక పాలనను ప్రజలు, ప్రజాప్రతినిధులు వాస్తవాన్ని గుర్తించారని, ప్రజల్లో మార్పు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాడు రజాకార్ల పాలన నుండి విముక్తి పొంది స్వతంత్ర తెలంగాణ సాధించుకుంటే నేడు కల్వకుంట్ల కుటుంబ పాలన నుండి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు పోరాడాల్సిన పరిస్థితులు దాపురించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా మిగతా ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత ఆలోచించి అణిచివేత ధోరణి, ప్రశ్నించే గొంతులను నొక్కివేసే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీజేపికి తమ విలువైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దుబ్బాక నియోజకవర్గంలో గత ఉప ఎన్నికల్లోనే ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెప్పారని, ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు తేరుకోలేని విధంగా భారీ మెజార్టీతో తన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారందరికీ బీజేపిలో సముచిత స్థానం ఉంటుందని, కొత్త, పాత అనే తేడా లేకుండా అంతా బీజేపిలో సమానమే అన్నారు. అదేవిధంగా రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ బక్కన్న ఎల్లవ్వ సైతం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి తీర్థం పుచ్చుకున్నారు.

# గెలుపే లక్ష్యం

**-అందరినీ కలుపుకుపోతా**

**-కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ**

సిద్దిపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిద్దిపేటలో గెలుపే లక్ష్యంగా పాటుపడుతానని కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మరోసారి సత్తా చూపించేందుకు అధిష్టానం తనకిచ్చిన అవకాశంగా భావిస్తానన్నారు. అభ్యర్థిత్వం ఖరారైన అనంతరం హైదరాబాద్ నుండి సిద్దిపేటకు వచ్చిన పూజల హరికృష్ణకు పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ టికెట్ కోసం ఎంతోమంది ప్రయత్నించారని, ఆ అదృష్టం తనకు దక్కిందని, సిద్దిపేటలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులందరినీ కలుపుకుపోతూ అందరి సహకారంతో కాంగ్రెస్ బలాన్ని పెంచేందుకు కృషి చేస్తానన్నారు. హరికృష్ణను సన్మానించిన వారిలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామొద్దీన్, మైనార్టీ సెల్ కన్వీనర్ కలీమొద్దీన్, సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి ఉన్నారు.

-అందరినీ కలుస్తూ

అధిష్టానం ఆశీస్సులతో టికెట్టు పొందిన హరికృష్ణ అందరినీ కలుపుకునేందుకు





కృషి చేస్తున్నారు. సిద్దిపేటకు వచ్చిన హరికృష్ణ వెనువెంటనే సిద్దిపేటలోని సీనియర్ నాయకులందరినీ కలుస్తూ పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, సిద్దిపేటలో కూడా సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. శనివారంనాడు కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, సూర్యవర్మ, నాయిని నర్సింహారెడ్డి, దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మార్క సతీష్, గంప మహేందర్‌లను వారి ఇంటికి వెళ్లి కలిశారు.





## ఏడుపాయల ఆలయం మూసివేత

**నేడు ఉదయం 8 గంటలకు పునర్దర్శనం**

పాపన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ః తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానం శనివారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు మూసివేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తిరిగి నేడు (ఆదివార) వేకువ జామునే తెరిచి ఆలయ సంప్రోక్షణ, అమ్మవారి అభిషేకం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బాలాగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు భక్తులు సహకరించాలని వారు కోరారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



నంగునూరు, అక్టోబర్ 28, మనం న్యూస్ః నంగునూరు ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొనే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైనట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. ఇంటి దగ్గర సెల్‌ఫోన్‌కు, టివికి దూరంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గతంలో నిర్వహించిన పరీక్షల ఫలితాల ప్రగతి పత్రాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు. నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు రామస్వామిని విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ వేముల రాజమౌళి, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, నాగలక్ష్మి, తిరుపతి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌వి తప్పుడు ప్రచారాలు

**-జూటా మాటలు నమ్మవద్దు**

**-ఓటమి భయంతోనే కొత్త ఆందోళన**

**-బీజేపితోనే అభివృద్ధి సాధ్యం**

**-బీజేపి మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివ ప్రసాద్‌గౌడ్**

దుబ్బాక, అక్టోబర్ 28, మనం న్యూస్ః ఓడిపోతున్నామనే భయంతోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని బీజేపి దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్ అన్నారు. శనివారం దుబ్బాకలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ఏం అభివృద్ధి చెందిందో ప్రజలకు చెప్పాలన్నారు. నేడు జరగనున్న ఎన్నికల్లో మెదక్ ఎంపి తెరాస పార్టీ అసెంబ్లీ అభ్యర్థి



కొత్త ప్రభాకర్‌రెడ్డి ఓడిపోతున్నాడన్న భయంతో ప్రజలను మభ్యపెట్టేందుకు జూటా మాటలు చెప్పుకొస్తున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలి చిన రెండున్నర సంవత్సరాల కాలంలోనే దుబ్బాక ఎంతో అభివృద్ధి చేశారని, కానీ నేడు ఏడు సంవత్సరాలు గెలిచిన ఎంపి ప్రభాకర్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి నియోజకవర్గంలో చేశాడో బహిరంగంగా తెలపాలన్నారు. నేడు బిఆర్ ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గమనిం చాలన్నారు. దుబ్బాక అభివృద్ధి కావా లంటే ప్రశ్నించే గొంతు కావాలని, అది ప్రజల్లోనే ఉందని గుర్తుపెట్టుకో వాల న్నారు. నేడు దుబ్బాక అభివృద్ధికై ప్రశ్నించే గొంతు కేవలం రఘునందన్‌రావుతోనే సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో విద్యాబోధన

కొండపాక, అక్టోబర్ 28, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యాబోధన సాగుతుందని, అందుకు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉండాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని సిరిసినగండ్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికై ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, పాఠ్యపుస్తకాల వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సెల్‌ఫోన్‌లకు, టివిలకు దూరంగా ఉంచాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్, ఎస్ఎంసి ఛైర్మన్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు



కొండపాక, అక్టోబర్ 28, మనం న్యూస్ః కొండపాక మండలం దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం వద్ద రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట నుండి మోటార్ సైకిల్‌పై వీరేశలింగం '(45), నాగమణి (41) అనే దంపతులు కలెక్టర్ కార్యాలయం వెళ్లడానికి రాజీవ్ రహదారిపై యుటర్న్ తీసుకుంటుండగా సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న బైక్ ఢీ కొట్టింది. దీంతో సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న శివ (36)కు, కలెక్టర్ కార్యాలయం వెళ్తున్న వీరేశలింగంలకు తీవ్ర గాయాలు కాగా నాగమణికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మహేందర్, రమేష్‌లు వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఘటనలో గాయపడిన శివ కుడిచేయి విరిగిందని, శివ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నట్లు సమాచారం.

## కొనసాగుతున్న వాహనాల తనిఖీలు

కొండపాక, అక్టోబర్ 28, మనం న్యూస్ః కొండపాక మండలంలో పలుచోట్ల పోలీసులు వాహనాల తనిఖీ కొనసాగిస్తున్నారు. శనివారం కొండపాకతోపాటు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తొగుట సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ బిఎస్ఎఫ్ పోలీసులు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వెలికట్ట క్రాస్‌రోడ్ వద్ద జనగామ రోడ్డుపై, కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్ స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీ చేశారు.

## మహిళ మెడలోంచి పుస్తెలతాడు చోరీ

కొండపాక, అక్టోబర్ 28, మనం న్యూస్ః బైక్‌పై వెళ్తున్న మహిళ మెడ నుంచి మరో బైక్‌పై వెంబడించిన వ్యక్తి పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన కుకునూరుపల్లి మండలం మేధినీపూర్ శివారులో జరిగింది. ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం తపాస్‌పల్లి గ్రామానికి చ ఎందిన ఈల కనకవ్వ తన బంధువులైన ప్రశాంత్, అనూషలతో కలిసి కుకునూరుప్లి సంతకు వచ్చి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమద్యంలో మేధినీపూర్ ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వెంబడిస్తూ వెనుక వైపు నుండి కనకవ్వ మెడలోని పుస్తెలను, నల్లపూసలను తెంపుకొని పరారయ్యాడు. చైన్ స్నాచింగ్ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సిసిటివి, ఇతర సాంకేతిక సాయంతో నేరస్తులను త్వరగా పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## బీజేపి నాయకుల అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు**



మిరుదొడ్డి, అక్టోబర్ 28, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై సోషల్ మీడియాలో బీజేపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షులు జీడిపల్లి రవి అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ఎస్ఐకి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డిపై బీజేపి నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ర్యాకం శ్రీరాములు, చిట్టాపూర్ సర్పంచ్ రాజు, వీరారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బోయ శ్రీనివాస్, సతీష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# దుబ్బాకలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

# భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

**-బీజేపి, బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు చేసిందేమీ లేదు**

**-సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు**

మిరుదొడ్డి, అక్టోబర్ 28, మనం న్యూస్ః జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు వెంకట్‌స్వామిగౌడ్, మిరుదొడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షులు బాల్‌నర్సుగౌడ్ అన్నారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల కేంద్రాల్లో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలోని బీజేపి పార్టీలు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రజలను మోసం చేసేందుకే మరోసారి రఘునందన్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. ప్రజలు ఈసారి ఆలోచించి దివంగత నేత చెరుకు ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ ప్రజలను చైతన్యపరుస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నై భూపాల్‌గౌడ్, మహేష్, సుదర్శన్ రత్నారెడ్డి, నవాజ్, నరేష్, రాజు, అశోక్, బాలు, మల్లేశం, సుమలతతోపాటు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

పాపన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ః మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలింగ్ విషయమై ఈవియంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు విద్యార్థి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఈ ఎన్నిక సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు నరేందర్, యశోదల ఆధ్వర్యంలో కొనసాగగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేశ్వర్‌తోపాటు వెంకటేశం, వేణుగోపాల్‌రెడ్డి, శశికుమార్‌రెడ్డి, ప్రవీణ్, రాజు, నాగరాజు, జరీనా, సుకన్య, పద్మ తదితరులు ఎన్నికల తీరును పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.





## నేడు మెదక్‌కు మల్లికార్జున్ ఖర్గే రాక



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ః ఏఐసిసి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం మెదక్ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మెదక్ రానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సాయంత్రం మెదక్‌కు చేరుకొని రాందాస్ చౌరస్తాలో కార్నర్ సమావేశంలో పాల్గొంటారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంప్లి రోహిత్, మెదక్ కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేసుతన్నారు. అదేవిధంగా ఖర్గే పర్యటనను విజయవంతం చేసేందుకు జన సమీకరణపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఖర్గే అంతకుముందు సంగారెడ్డి, నర్సాపూర్‌లలో ప్రచారంలో పాల్గొంటారు.

## నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని సబ్‌స్టేషన్



చేర్యాల, అక్టోబర్ 28, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలోని సబ్‌స్టేష న్ నిర్మాణం పూర్తయి నాలుగు నెలలు గడిచినా ప్రారంభానికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్య దర్శి కత్తుల భాస్కర్‌రెడ్డి అన్నా రు. గత నాలుగు నెలల ముం దు సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేసినా నేటి వరకు కూడా కనెక్షన్ ఇచ్చి ప్రారంభించలేదన్నారు. వెంటనే కనెక్షన్ ఇచ్చి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులనంతా ఏకం చేసి పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. దీని ద్వారా పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, కడవేరుగు గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కనెక్షన్ ఇచ్చి ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



# బాధిత కుటుంబానికి ఆర్యవైశ్య మహాసభ చేయూత

## వైద్య ఖర్చుల కోసం రూ.50 వేలు అందజేత

సిద్దిపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పట్టణానికి చెందిన నిరుపేద వైశ్య దంపతులు ఇటీవల ప్రమాదానికి గురి కాగా వారికి చికిత్స కోసం సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ ముందుకొచ్చింది. బండ లావణ్య అశోక్ దంపతులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో విషయాన్ని తెలుసుకున్న సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ సభ్యులు రూ. 50 వేలను సమీకరించి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ నివాసంలో అట్టి రూపాయలను అభినవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బండ అశోక్ దంపతులు ప్రమాదానికి గురి కావడం తీవ్రంగా కలిచివేసిందన్నారు. నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలతోపాటు పేదరికంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఆర్యవైశ్య మహాసభ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఆపద విషయాన్ని తెలుసుకొని సభ్యులు రూ. 50 వేలు సమీకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్‌కుమార్, అయిత పురుషోత్తం, మాంకాల నాగరాణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు

- ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు
- హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్



హుస్నాబాద్,అక్టోబర్ 28,(మనం న్యూస్)ః నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్ హెచ్చరించారు. పరిమితికి మించి నాలుగు ఆటోల్లో ఒక్కొక్క ఆటోలో 18 మంది కూలీలను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలను మండలంలోని పందిళ్ళ స్టేజీ వద్ద హుస్నాబాద్ సి.ఐ.కిరణ్, ఎస్.ఐ.తోట మహేశ్‌లు ఆపి వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.కిరణ్ మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోయిన కుటుంబమంతా రోడ్డున పడుతాదన్నారు. ఒక్క ఆటోలో 18 మంది ప్రయాణికులను ఎక్కించుకోవడం పట్ల ఆటో డ్రైవర్ల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆటో డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. నిర్లక్ష్యం కారణంగా డ్రైవర్ల ప్రాణాలతో పాటు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఉంటుందన్నారు. విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం శ్రేయస్కరం కాదన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారి పై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# నర్సాపూర్‌పై వీడిన సస్పెన్స్

మెదక్, అక్టోబర్ 28, మనం న్యూస్ః నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై సస్పెన్స్ వీడింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి వైపే మొగ్గు చూపుతూ సెకండ్ లిస్టులో చోటు కల్పించింది. నియోజకవర్గం నుండి అధిష్టానానికి నలుగురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో రాజిరెడ్డితోపాటు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, పిసిసి సభ్యులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్‌లు ఉన్నారు. టికెట్ కోసం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ ఢిల్లీ స్థాయిలో తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ చివరికి నిరాశే మిగిలింది. మిగిలిన ఇద్దరు వారి స్థాయిల్లో ప్రయత్నం చేశారు. కానీ అధిష్టానం ఆవుల రాజిరెడ్డిని ఎంపిక చేసింది. దీంతో రాజిరెడ్డి వర్గం నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మాసాయిపేట మండలానికి చెందిన ఆవుల రాజిరెడ్డి 2014 నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు ఆర్థిక సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు.





### సొంత పార్టీ నేతల నుండి అసంతృప్తి గళం

ఆవుల రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడంపై సొంత పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తనతోపాటు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న గాలి అనిల్‌కుమార్, రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్‌లు శనివారం ఒకచోట సమావేశమై తమ నిరసన గళం వినిపించారు. బిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా వ్యవహరిస్తున్న వ్యక్తికి టికెట్ ఇవ్వడం సరికాదని అధిష్టానం మనోసారి పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ముగ్గురిలో ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటామని ప్రకటించారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్




సంగారెడ్డి, అక్టోబర్ 28, మనం న్యూస్ః త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు ఓటు అవగాహనపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఓటర్లంతా తప్పనిసరిగా బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు ఈనెల 31వరకు చివరి అవకాశం అన్నారు. అంతేకాకుండా జిల్లాలోని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గాల్లో ఓటు హక్కు నమోదు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ బైక్ ర్యాలీలో అదనపు ఎస్పీ అశోక్, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయి సమావేశం



జిన్నారం, అక్టోబర్ 28, మనం న్యూస్ః జిన్నారం మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎన్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సంరద్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహణ కోసం చర్చింరారు. మొదటి విడతగా మండల నాయకులు నాలుగు రోజుల పాటు మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పి వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, వైస్ ఎంపిపి గంగు రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఎంఎల్ కాలనీ దళిత కమిటీ అధ్యక్షులుగా బేగరి ప్రశాంత్



సదాశివపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ః పిఎస్ఎంఎల్ కాలనీ దళిత కమిటీ అధ్యక్షులుగా బేగరి ప్రశాంత్‌ను ఎన్నుకున్నట్లు దళిత కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం సదాశివపేటలోని పిఎస్ఎంఎల్ కాలనీలోని దళితులు, బహుజనులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేశారు. సంఘ సభ్యుల సమక్షంలో ముఖ్య పదవులకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిపి అందరి నిర్ణయం మేరకు అధ్యక్షులుగా బేగరి ప్రశాంత్‌ను, ఉపాధ్యక్షులుగా మ్యాదరి ప్రకాష్, జాయింట్ సెక్రటరీగా సజ్జపురం పవన్‌కుమార్, జనరల్ సెక్రటరీగా బేగరి ఆనంద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల, పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంగులూరి ప్రభు, సలహా సూచనల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ సంఘం సభ్యులందరూ ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సంఘ సభ్యులంతా ఒక్కతాటిపై ఉండి అంబేద్కర్ యువజన సంఘాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. దళితుల హక్కుల కోసం ఎంత పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలె

- నాడు ఎట్ల ఉండె..

ఇప్పుడు ఎట్ల ఉన్నది ఆలోచించాలె

- ఎన్నికలనంగనే ఆగం కావద్దు ఆలోచించి ఓటేయ్యాలి

- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

- హుస్నాబాద్‌ను మరింత మంచిగ చేసుకుందాం

- మూడోసారి గెలిపియ్యండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్



హుస్నాబాద్,అక్టోబర్ 28,(మనం న్యూస్)ః తెలంగాణ పల్లెలు, తండాలు ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి తాండవమాడుతున్నయ్..ఈ అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే మీ ఆశీర్వాదం వొడితల సతీశ్‌కుమార్‌కే ఉండాలని బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించాలని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని తోటపల్లి, గాంధీనగర్, మాలపల్లి, మడద, రాములపల్లి, పొట్లపల్లి, బంజెరుపల్లి, కూచనపల్లి, పందిళ్ళ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్‌లు శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం నాడు ఎట్ల ఉండే...నేడు ఎట్ల ఉన్నదో ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలో నెంబర్.1 స్థానంలో నిలబెట్టిందన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచితి విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని ఆయన కొనియాడారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ,



మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఎంతో అభివృద్ధి జరిగాయన్నారు. పారిశ్రామిక రంగాలలో తెలంగాణకు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాల కంపెనీలు వస్తున్నాయని ఇదంతా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితమేనని ఆయన అన్నారు. తలసరి ఆదాయంలో విద్యా, వైద్య రంగాల్లో మన రాష్ట్రానికి సాటి దేశంలో ఏ రాష్ట్రం లేదని, 2023 బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజారాజకంగా తయారు చేసామన్నారు. మేనిఫెస్టోలో ఉన్న అన్ని అంశాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కేసీఆర్ మాట ఇస్తే తప్పడని ఇప్పటి వరకు రెండు సార్లు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగించాలంటే మూడోసారి అధికారాన్ని ఇవ్వాలని రాష్ట్రంలో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా, హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### మూడోసారి గెలిపియ్యండి
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

ప్రజలు ఆశీర్వదించి మూడోసారి నన్ను గెలిపియ్యాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. ఎక్కడికి వెళ్లినా ప్రతి గ్రామంలో మహిళలు, ప్రజలందరూ ఘనస్వాగతం పలుకుతున్నారని మీ యొక్క అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఇప్పటి వరకు ఆయా గ్రామాలలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అందించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీలోకి చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. ప్రజలు ప్రతిపక్షాలు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికలప్పుడే వచ్చే నాయకులను నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామన్నారు. మూడో సారి గెలిపియ్యండి హుస్నాబాద్‌ను మరింత మంచిగా చేసుకుందామన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపియ్యాలన్నారు.

## ప్రతి ఇంటికి ఆసరా.. ప్రతి గడపకు సంక్షేమం

### మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, అక్టోబర్ 28, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి ఇంటికి ఆసరా పింఛన్, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సీట్లు అమ్ముకుంటున్న కాంగ్రెస్ పార్టీ, మతతత్వ నినాదంతో ముందుకు వెళ్తున్న బీజేపి పార్టీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు. దశాబ్ది కాలంలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి హామీని నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. కులం, మతం, ప్రాంతం భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ అందించిందన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతిపక్షాలు ఏ మొహం పట్టుకొని ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఏది చేపట్టినా ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నా యన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్జలు స్పష్టమైన తీర్పును ఇవ్వబోతున్నా రని, తనకు భారీ మెజార్టీ అందించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు ప్రశాంత్, గౌతమ్ తదితరులను ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, వైస్ ఎంపిపి స్వప్న శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ శంకర్ యాదవ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50 వేలు దాటితే ఆధారాలుండాలి

లేదంటే డబ్బులు సీజ్ చేస్తాం

ఓటు హక్కును అందరూ సద్వినియోగపరుచుకోవాలి

హుస్నాబాద్ సి.ఐ.కిరణ్

కోహెడ,అక్టోబర్ 28,(మనం న్యూస్)ః పోలీసుల తనిఖీల్లో రూ.50 వేలు దాటితే ఆధారాలుండాలని, లేదంటే ఆ డబ్బులను సీజ్ చేస్తామని హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్ అన్నారు. మండల కేంద్రంలో నలుమూలాల కేంద్ర బలగాలు, పోలీసులతో శనివారం వాహనాలను ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సి.ఐ.కిరణ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పేపర్లు చూపించకపోతే ఆ మొత్తాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంతో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు





లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. లేదంటే డయల్ 100, కంట్రోల్ రూమ్ 8712667100 కి ఫోన్ చేసి సమాచారమివ్వాలని ఆయన సూచించారు. ఓటరుకు ఏవరూ ఆటంకం కలిగించినా ఉపేక్షించబోమని, పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే తమ విధి నిర్వహణ పట్ల బాధ్యాతాయుతంగానే వ్యవహరిస్తారన్నారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావొద్దని, మీకు నచ్చిన, మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటు శాతాన్ని పెంచాలన్నారు. పోలింగ్ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్.ఐ.తిరుపతి, హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, అక్కనపేట ఎస్.ఐ. తాండ్ర వివేక్, పారా మిలటరీ సిబ్బంది, పోలీసులు, తదితరులున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో అక్రమ మద్యం స్వాధీనం

సంగారెడ్డి, అక్టోబర్ 28, మనం న్యూస్ః సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌గా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపారు. ఈ దాడుల్లో భాగంగా శనివారం ఉదయం జహీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నడుపుతున్న మూడు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి 23 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు సిసిఎస్ పోలీసులు తెలిపారు.



# బిఆర్ఎస్ అంటేనే భరోసాలేని రాష్ట్ర సమితి

**-హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం**

**-కళ్ల ముందే కదలాడుతున్న కాళేశ్వరం నాణ్యతా లోపం**

**-డిడిలు కట్టించుకొని యాదవ సోదరులకు బిఆర్ఎస్ మోసం**

**-బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు**

దుబ్బాక టౌన్/తొగుట, అక్టోబర్ 28, మనం న్యూస్ః ఇచ్చే హామీలను అమలు చేయలేకపోవడంతోపాటు, ప్రజా సంక్షేమమని ఊదరగొట్టే బిఆర్ఎస్ పార్టీ నేడు భరోసాలేని రాష్ట్ర సమితిగా ప్రజల్లో నిలిచిపోతుందని దుబ్బాక ఎమ్మెల్యే , దుబ్బాక బీజేపి అసెంబ్లీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు పేర్కొన్నారు. శనివారం రోజున ఆయన తొగుటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని లింగాపూర్, బంజేరుపల్లి, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నెలలు గడవకముందే నాణ్యతా లోపంతో బ్యారజ్ పిల్లర్లు కుంగిపోతున్నాయని, అదే రీతిలో ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పునాదులు





సైతం కుంగిపోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఇచ్చిన దళితబంధు, బిసిబంధు అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గ్రామ గ్రామాన బెల్టు షాపులు తెరిచి లిక్కర్ అమ్మకాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కానీ ప్రజా సంక్షేమం కోసం అట్టడుగు స్థాయిలో నిలుపుతున్నారన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఏ ఒక్క పేద, మధ్యతరగతి, సామాన్య కుటుంబాల జీవితాలు బాగుపడలేదని, నేటికీ యాదవ సోదరులు గొర్రెల కోసం కట్టిన డిడిలకు నెలలు గడిచినా ఇంత వరకు గొర్రెలు పంపిణీ చేయలేని అసమర్థ ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ప్రజలు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న మోసపూరిత మాటలను, వారి హామీలను విస్మరించి ప్రజా సంక్షేమానికి పాటుపడే బీజేపి పార్టీకి తమ విలువైన ఓటు వేసి తనను దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి పూర్తి అవకాశం ఇస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి అభివృద్ధికి చిరునామాగా దుబ్బాక నియోజకవర్గాన్ని నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట బీజేపి మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు చంద్రం, సీనియర్ నాయకులు విభీషణ్‌రెడ్డి, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. శరత్**



సంగారెడ్డి, అక్టోబర్ 28, మనం న్యూస్ః ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన, ప్రణాళికతో నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా. శరత్ అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు, నిబంధనలు తదితర అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్‌ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, వంటి అంశాలు చాలా కీలకమైనవని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని, ఇందుకు ముందస్తు ప్రణాళికతో పూర్తిగా సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్‌ల స్వీకరణ సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని, ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌డిఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకుల పార్టీలు అణగారిన వర్గాల మధ్య యుద్ధమే ఈ ఎన్నికలు

**ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గరాజ్**



గజ్వేల్, అక్టోబర్ 28, మనం న్యూస్ః తెలంగాణ గడ్డమీద అగ్రకుల పార్టీలకు అణగారిన వర్గాల ప్రజలకు మధ్య రాజకీయ ఎన్నికల యుద్ధం మొదలైందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవిబాబు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుగ్గరాజ్ ఖరారైన సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 7 శాతం లేని అగ్రకుల వెలమ, రెడ్డిలు కోట్ల సంపదతతో 93 శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీల ఓట్ల సంపదతో ధర్మ సమాజ్ పార్టీ యుద్ధం ప్రారంభించిందన్నారు. అగ్రకుల నాయకులు బిసి ఎస్సీ ఎస్టీ బహుజన వర్గాల ప్రజల నుండి వేల కోట్లు దండుకొని నాయకతత్వం చెలాయిస్తున్నారని, ప్రాజెక్టుల పేరుతో నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల నుండి ఓట్లు అడుగుతున్నారని వారు ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మా ఫ్జల ఓట్లతో ప్రభుత్వాన్ని నిర్మిస్తామని ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. మన ఓట్లు మన రాజ్యం అనే నినాదంతో బిసి ఎస్సీ ఎస్టీ అగ్రకుల ప్రజాస్వామ్య వాదులంతా టార్చ్‌లైట్ గుర్తుకు ఓటేసి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ లింగంపల్లి భాస్కర్, జిల్లా నాయకులు ఉరేష్, సుమన్, బాబురావు, జోసెఫ్, బాబు, దేవరాజు , నవీన్ తదితరులు ఉన్నారు.

# నవంబర్ 5న హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు

**ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ మాదిగ**



దౌల్తాబాద్, అక్టోబర్ 28, మనం న్యూస్ః నవంబర్ 5వ తేదీన హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు యుద్ధభేరి నిర్వహించనున్నామని, ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ మాదిగ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని, మాదిగ జనాభా దమాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలని, ఈ విషయమై అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించే విధంగా మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని రాబోయే పార్లమెంట్ సమావేశంల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టే విధంగా అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాదిగలు రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రజా సంఘాల మేధావులు మిగతా కులాల కంటే అధికంగా జనాభాలో ఉన్నప్పటికీ సామాజిక నిర్మాణంలో ఉత్పత్తిలో తమ పాత్ర విస్మరించలేనిదన్నారు.

బీజేపి రెండుసార్లు అధికారంలోకి వచ్చినా ఎస్సీ వర్గీకరణణ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదని, ఈసారి తప్పకుండా ప్రవేశపెట్టేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. కావున నవంబర్ 5న జరిగే యుద్ధభేరిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు , దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సిద్ధిని రాజమల్లయ్య, సీనియర్ నాయకులు బాలుగారి కృష్ణ, దుర్గని నర్సింలు మాదిగ, మండల అధ్యక్షులు జంగపల్లి సాయిలు , డాక్టర్ రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో వెనకబడుతున్న బిఆర్ఎస్

**బిఆర్ఎస్‌కు ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బైబై... బీజేపికి జైజై**

దుబ్బాక టౌన్/తొగుట, అక్టోబర్ 28, మనం న్యూస్ః ఓ వైపు కార్యకర్తలు, మరో వైపు స్థానిక నాయకులు, ఇంకో వైపు ఏకంగా ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌ను వీడి బీజేపిలో చేరుతుంటే దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి పార్టీకి భారీగానే బలం పెరిగిందని చెప్పుకోవచ్చు. శనివారం రోజునే చేగుంట మండలం నుండి ఏకంగా ఎనిమిది మంది ఉప సర్పంచ్‌లు బీఆర్ఎస్‌ను వీడి బీజేపిలో చేరగా తొగుట మండలం వెంకట్రావుపేటలో సైతం బిఆర్ఎస్ వెనుకబడిందనే చెప్పుకోవచ్చు. వెంకట్రావుపేట ఎంపిటిసి, తొగుట మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు ముదిరాజ్‌తో సహా ఆరవ వార్డు మెంబర్ బీమరి స్వామి, 4వ వార్డు మెంబర్ బెజ్జనబోయిన స్వామితోపాటు సుమారు వంద మంది బిఆర్ఎస్ నాయకులు బీజేపిలో చేరగా వారికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తొగుట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బిఆర్ఎస్ నాయకుల అహంకారాన్ని ఆ పార్టీ నాయకులు తిప్పికొడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ముదిరాజ్‌లకు తీరని అన్యాయం జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీలో బిసిలకు స్థానం లేదని వెంకట్రావుపేట ఎంపిటిసి నర్సింలు అన్నారు. బీజేపిలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో అందరికీ సముచిత న్యాయం జరగడంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రజలకు ఆయన



చేస్తున్న సేవలను గుర్తించి తాము పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తొగుట మండలం వెంకట్రావుపేట ఎంపిటిసి కంకణాల నర్సింలు ముదిరాజ్, 4, 6వ వార్డు మెంబర్లు బెజ్జనమైన స్వామి, బీమరి స్వామితోపాటు బిఆర్ఎస్ నాయకులు బొగ్గుల స్వామి, పంది నర్సింలు, బెజ్జనమైన సత్తయ్య,బ ఒగ్గుల కనకయ్య, నాగులపల్లి యాదగిరి, బీమరి నర్సింలు, పంది కనకయ్య, బెజ్జనమైన స్వామిబు, బ్రాహ్మణుల నర్సింలు, లింగంపేట చిన్నలింగం, తాడేపు నర్సింలు, పిట్ల పెద్ద స్వామి, బిక్షపతి, వలపు రమేష్, బెజ్జనమైన గణేస్, కంకణాల చిన్న కనకయ్య, ఇప్ప స్వామి, కేసు నాగరాజుతోపాటు తదితరులు బీజేపి పార్టీలో చేరారు.

# 30 రోజులు నా కోసం కష్టపడండి

**-ఐదేండ్లు మీ సేవలోనే తరిస్తా**

**-ఎంపిగా ఏమీ చేయని వ్యక్తి అన్నీ తానే చేశాననడం సిగ్గుచేటు**

**-కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

దౌల్తాబాద్, అక్టోబర్ 28, మనం న్యూస్: అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, 30 రోజులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తే ఐదేండ్లు మీకోసం మీ సేవలో తరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దుబ్బాక అభివృద్ధి దివంగత నేత చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగింది తప్ప మరొకరు చేసిందేమీ లేదన్నారు. దుబ్బాకలో గ్రామగ్రామాన తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. దివంగత నేత ముత్యంరెడ్డి నాడు దొమ్మాట నియోజకవర్గం నేడు దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, నేడు కూడవెల్లి వాగు జలకళతో కళకళలాడుతుందంటే అది ముత్యం రెడ్డి చేసిన సేవే అని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రతి మండల కేంద్రానికి మోడల్ స్కూల్, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డుల నిర్మాణం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయకపోయినా అంతా తానే చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఉప



ఎన్నికల్లో మాయమాటలతో గెలిచిన రఘునందన్‌రావు నిరుద్యోగ భృతితోపాటు మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను ఆదుకుంటామని మభ్యపెట్టి ఏ ఒక్క పని చేయకపోవడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంట అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన బీజేపి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, రాయపోల్ అధ్యక్షులు సుధాకర్, చేగుంట అధ్యక్షులు వడ్ల నవీన్, నార్సింగి అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, దశరథరెడ్డి, మల్లారెడ్డి, భద్రయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.







## మల్లన్న ఆలయ ప్లంబింగ్ సామాగ్రి దొంగిలించిన దుండగులు



కొమురవెల్లి, అక్టోబర్ 28, మనం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జు నస్వామి దేవస్థానంలో తోట బావి వద్ద ఉన్న ప్లంబింగ్ స్టోర్ నుండి శుక్రవారం సాయంత్రం చోరీకి గురైన విషయమై ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి వైరాగ్యం అంజయ్య వారి సిబ్బంది శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ప్లంబింగ్ స్టోర్ ఇం చార్జ్ విజయ్‌కుమార్ నీటి సరఫరాకు అవసరమయ్యే పనుల విభాగం బాధ్యులుగా వివరిస్తున్నారు. శుక్రవారం స్టోర్‌కు వెళ్లి చూడగా తాళం పగులగొట్టి ఉన్నందున ప్లంబింగ్ సామాగ్రి కనబడకపోవడంతో అక్క ఉన్న చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకోగా ఎవరు కూడా చూడ లేదని సమాధానం ఇవ్వడంతో ఆలయ ఏఈఓ అంజయ్యకు తెలియ జేయగా స్టోర్‌ను పరిశీలించి సుమారు రూ. 70 వేల వరకు సామాగ్రి దొంగిలించబడిందని గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు గ్రామంలోని ఓ పాత ఇనుప సామాను కొనుగోలు దుకాణంలో కొందరు గ్రామస్తులు దేవాలయానికి సంబంధించిన సామాగ్రి వస్తువులను గుర్తించారు. ఈ విషయాన్ని ఆలయ వర్గాలకు తెలుపగా వెంటనే వెళ్లి ఆ దుకాణంలో సామాగ్రిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇదించారు. చోరీకి పాల్పడ్డ సామాగ్రి దొంగిలించిన వ్యక్తిని, వాటిని కొనుగోలు చేసిన దుకాణదారుడిపై ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసులో ముగ్గురు నిందితులను పోలీస్ స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇంకా ఈ కేసులో ఎవరెవరు ఉన్నారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



జగదేవ్‌పూర్, అక్టోబర్ 28, మనం న్యూస్: మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కాసాని వీరప్ప, మంగళి మణెమ్మ, దేవుని బాల్‌నర్సయ్యలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల కుటుంబాలను కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు శనివారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు ప్రసాద్, మచ్చేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, వెంకటస్వామి, అమర సుభాష్, కొడారి సత్యనారాయణ, లింగప్ప, యాదగిరిచారి, గుర్రం వేద, కిషన్ యాదవ్, జగదీష్, మాజీ ఎంపిటిసి నర్ర మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పరామర్శ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 28, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండలం వట్టిపలి గ్రామానికి చెందిన ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన గోలి నవీన్ మూడు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రజిత రాజేందర్‌రెడ్డి, ఎంపిటిసి స్రవంతి శివకుమార్ తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ ఇలాఖాలో అసంతృప్తి సెగలు

### మళ్లీ గెలిచేది కేసీఆరే

గజ్వేల్, అక్టోబర్ 28, మనం న్యూస్: సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్‌పూర్ మం డల కేంద్రంలో నిన్న ఉప సర్పంచ్‌లు, నేడు యువజన నాయకులు మండల పరి ధిలోని ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి గళం వినిపిస్తున్నారు. మండల ప్రజాప్రతినిధులు, తెరాస మం డల పార్టీ నాయకుల తీరు వచ్చే ఎన్నికల్లో కారు మాదే సర్కారు మాదే అనే పోకడలో ఉన్నారని ప్రజల్లో నానుడి. పెద్దమనుషుల నోటిలో ఒకనాడు ఉంది ముందుగా మురిసిన వాడికి పండుగ గుర్తుండదు అన్నట్లుగా జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ నాయకుల పనితీరు అలా ఉందని మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు భావిస్తున్నారు. పార్టీకి బలమైన పునాదులు కార్యకర్తలు, యువ నాయకులే అనే అంశాన్నిమర్చిపోతి గత రెండు పర్యాయాలు తెరాస పార్టీని సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకున్నాం. మీకు నచ్చినట్లయితే పార్టీలో ఉండండి. లేదంటే మీరు వెళ్లిపోవచ్చు. అనే అంశాలు కూడా మండ పరిధిలోని వాట్సప్ గ్రూప్‌లలో చర్చనీయాంశంగా మారాయి. సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి హరీష్‌రావుపై, జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో గజ్వేల్ తలమానికంగా మారింది. అన్ని రంగాల్లో గజ్వేను ముందు నిలిపి రాష్ట్రానికే దిక్సూచిగా నిలబెడుతున్నారు. అయితే అన్ని గ్రామల్లో పథకాలు అమలవుతున్నప్పటికీ మండల నాయకులు టీఆర్ఎస్‌ను తుంగలో కలుస్తున్న తీరుగా జగదేవ్‌పూర్ మండల వాట్సాప్ గ్రూప్‌లలో చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధులు పెద్ద మనసుతో ఆలోచించి కార్యకర్తలను, యువజన నాయకులను, ఉప సర్పంచ్‌లను పార్టీ శ్రేయోభిలాషులను గుర్తుంచుకొనిపార్టీ అభివృద్ధికి, కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో గెలుపొందే విధంగా కృషి చేయాలని యువజన నాయకులు, మండల పార్టీ నాయకులు వాట్సప్ గ్రూప్‌ల ద్వారా కోరుతున్నారు.

# తెలంగాణ కోసం పోరాడిన పొన్నంను గెలిపించాలి

- గడప గడపకు ఆరు గ్యారంటీలు ప్రచారం చేయాలి
- కేసీఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి
- ప్రతి బూత్‌లో కమిటీ వేయాలి
- ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్
- పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు
- ప్రజల కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ గెలవాలి
- అల్గిరెడ్డి భవిష్యత్తు బాధ్యత నాదే
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్,అక్టోబర్ 28,(మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అతడిని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ పిలుపునిచ్చారు. మండలంలోని పోతారం(ఎస్) గ్రామ శివారు లోని శుభం గార్డెన్స్‌లో హుస్నాబాద్ టౌన్, హుస్నాబాద్ రూరల్, అక్కనపేట మండలాల బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్, ఏఐసిసి మెంబర్ గోపినాథ్ పలనీ అప్పన్, కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా క్రిస్టోఫర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలను గడప గడపకు వెళ్లి ప్రచారం చేపట్టాలని ఆయన సూచించారు. ప్రకటించిన ఆరు పథకాలతోనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కర్ణాటకలో బీజేపీ పాలించిన సమయంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. మనకు మిగిలింది కేవలం ముప్పై రోజులేనని ఆ 30 రోజుల్లో ప్రతి ఇంటిని మూడుసార్లు చుట్టి రావాలన్నారు. కేసీఆర్ మాయమాటలు, మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గడపకు వెళ్లినపుడు పది నిమిషాలు కేటాయించి ప్రజలకు కేసీఆర్ వైఫల్యాలు తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను సైతం ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని ఆయన సూచించారు. హుస్నాబాద్‌లో మీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఆయన ఉద్యమ నాయకుడు అని అసెంబ్లీకి పంపిస్తే ఆయనకు మంత్రి పదవి కూడా వస్తుందన్నారు. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తే తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, జిల్లా నాయకుడు బస్వరాజు శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, ఆయా మండలాల నాయకులు ఎం.డీ.హసన్, వెన్న రాజు, పున్న సది, ఆవుల మల్లేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు

– హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

గౌరవెల్లి భూనిర్వాసితులను పోలీసులతో దాడి చేపించిన ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు నాంది పడిందని ఆయన అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న కృషితో వై.యస్.ఆర్.సహయంతో గౌరవెల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పదేండ్లలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుండా గౌరవెల్లిని పూర్తి చేసామంటూ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయంలో వరద కాలువ, సొరంగ మార్గం పూర్తి చేసినమన్నారు. హుస్నాబాద్ సీటు 2018 లో మీరు తీసుకున్నారు ఈసారి కాంగ్రెస్‌కి ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. పార్టీ ముందస్తు ఆలోచనతోనే నన్ను హుస్నాబాద్‌కు పంపారని ఆయన పేర్కొన్నారు. 2018 పార్లమెంట్ ఎన్నికల్లో నేను పార్లమెంట్ సభ్యుడిగా నామినేషన్ వేసిన తర్వాత మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పార్టీని వీడి ఇటీవల పార్టీలో చేరిన నేను ఎటువంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. పార్టీ టికెట్ రాలేదని తొందరలో ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాంగ్రెస్‌లో ఉంటే తన భవిష్యత్తు బాధ్యత నాదేనంటూ ఆయన హామీ ఇచ్చారు. కష్టకాలంలో ప్రజలను రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఆయన కోరారు. ఏవరి బూత్‌లో వారే హీరో అని ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీలను ప్రతి గడప గడపకు తెలియపర్చి ఓట్లు అడగాలన్నారు. పొట్లపల్లి రాజన్న, కొత్తకొండ వీరభద్రుడు, హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి ఆలయాలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ఆయన ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రారంభించిన పథకం అల్పాహారం చిన్నారులకు పెడుతున్నారా అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆయన అన్నారు. అందుకే కవితను అరెస్టు చేయలేదని ఆయన ఆరోపించారు. నా ఆస్తులు, కేటీఆర్ ఆస్తుల పై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాలు విసిరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.





# విశ్వరూప మహాసభ ద్వారానే మాదిగ జాతి భవిష్యత్తు

-పార్టీలను నమ్ముకుంటే మిగిలేది శూన్యం

-ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ

గజ్వేల్, అక్టోబర్ 28, మనం న్యూస్ః నవంబర్ 18వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభనే విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగ జాతి భవిష్యత్తును నిర్ణయిస్తుందని , అందుకు ఇండ్లకు తాళాలు వేసి జాతి యావత్తు ఎస్సీ వర్గీకరణే సాధనే ధ్యేయంగా జరిగే సంగ్రామంలో హైదరాబాద్‌కు తరలి రావాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ప్రజ్ఞాపూర్ పట్టణంలోని మాదిగల పోచమ్మ గుడి మైదానంలో మాదిగ విశ్వరూప మహాసభ జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముంద్రాతి కృష్ణతో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో మాదిగలు పార్టీల చుట్టూ తిరిగితే మిగిలేది శూన్యమే అన్నారు. ఓట్ల కోసం, పదవుల కోసం పార్టీలు మాదిగలను ఉపయోగించుకుంటున్నారే తప్ప మాదిగల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. నిజంగా రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఇన్నేళ్లు ఎస్సీ వర్గీకరణ కోసం ఎందుకు పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. ఈ కీలక సమయంలో నవంబర్ 18న లక్షలాది మందితో మాదిగల విశ్వరూ మహాసభను నిర్వహిస్తున్నామని, ఇళ్లకు తాళాలు వేసి సభకు తరలి రావాలన్నారు. పార్టీలను నమ్ముకునే కంటే దండోరాను నమ్ముకుంటే బాగుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు మైస రాములు, జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు చెబర్తి యాదగిరి, నాగభూషణం, సల్ల శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



